ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 11.10.2025 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన, పప్పుధాన్యాల ఆత్మ నిర్భరత మిషన్ పథకాలు దేశంలోని లక్షలాది రైతుల భవిష్యత్తును మారుస్తాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

2. టీ స్క్వేర్ హబ్ కు సంబంధించిన నిర్మాణ పనులను వచ్చే నెలాఖరు నాటి కల్లా ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

3. వరంగల్, నల్గొండ జిల్లాల్లో హైదరాబాద్ టీ-హబ్ తరహాలో ఇంక్యూబేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నట్లుగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.

4. రానున్న రోజులలో ములుగు జిల్లా, ఏటూరు నాగారం మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు చేస్తున్నట్లు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు.

**PM AGRI SECTOR:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ వ్యవసాయం అనుబంధ రంగాలలో 42 వేల కోట్ల రూపాయలకు పైగా విలువైన బహుళ ప్రాజెక్టులు , పథకాల కు ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. భారత వ్యవసాయ పరిశోధన సంస్థ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ రంగంలో 35 వేల కోట్ల రూపాయల వ్యయంతో రెండు ప్రధాన కార్యక్రమాలై న 'ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన , పప్పుధాన్యాల ఆత్మ నిర్భరత మిషన్లను

నరేంద్రమోదీ ప్రారంభిం చారు. 24 వేల కోట్ల రూపాయలతో ప్రారంభించిన 'ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం కింద వ్యవసాయంలో ఉత్పాధకతను పెంచడం, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను నెలకొల్పడం, ఎంపిక చేయబడిన 100 జిల్లాలకు దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలు అందించడం ముఖ్య ఉద్దేశ్యం. 11 వేల 440 కోట్ల రూపాయలతో ప్రారంభించిన పప్పు ధాన్యాల ఆత్మనిర్భరత మిషన్ ద్వారా వాటి ఉత్పాదకతను అభివృద్ధి చేయడం, సాగు విస్తీర్ణాన్ని పెంచడం, పప్పు ధాన్యాల సేకరణ, నిల్వ చేయడం దీని ముఖ్య ఉద్దేశ్యం. వ్యవసాయం, పశుసంవర్ధకం, మత్స్య, ఆహార ప్రాసెసింగ్ రంగాలలో 5,450 కోట్ల రూపాయలకు పైగా విలువైన ప్రాజెక్టులను ప్రారంభించి , జాతికి అంకితం చే శారు. అలాగే , దాదాపు 815 కోట్ల రూపాయల విలువైన అదనపు ప్రాజెక్టులకు శంకుస్థాపన చే శారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ... ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన, పప్పుధాన్యాల ఆత్మ నిర్భరత మిషన్ పథకాలు దేశంలోని లక్షలాది రైతుల భవిష్యత్తును మారుస్తాయని అన్నారు. గత 11 ఏళ్లలో భారత వ్యవసాయ ఎగుమతులు రెట్టింపు అయ్యాయని, ఆహార ధాన్యాల ఉత్పత్తి దాదాపు 90 మిలియన్ మెట్రిక్ టన్నులు పెరిగిందని, కూరగాయలు, పండ్ల ఉత్పత్తి 6 వందల లక్షల మెట్రిక్ టన్నులు పెరిగిందని అన్నారు.

బైట్ ... ప్రధానమంత్రి నరేంద్రమోదీ

**NSD**

**T SQARE WORKS:**

టీ స్క్వేర్ హబ్ నిర్మాణ పనులను వచ్చే నెలాఖరు నాటికి ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జయేష్ రంజన్, సంజయ్ కుమార్, ఇతర సీనియర్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి ఈ విషయం తెలియజేశారు. టీ స్క్వేర్ భవనం ఒక ఐకానిక్ భవనంగా ఉండాలని, దానిని నిర్మించేటప్పుడు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి తెలిపారు. యాపిల్ వంటి అంతర్జాతీయ బ్రాండ్లు ఈ భవనంలో తమ స్టోర్లను

ఏర్పాటు చేయాలని, యుటిలిటి జోన్, తగినంత పార్కింగ్ సదుపాయాలు కూడా ఈ భవనంలో ఏర్పాటు చేయాలని కోరారు. టీ స్క్వేర్ భవనంలో కార్యకలాపాలు నిరంతరం కొనసాగేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అదే సమయంలో ఏఐ హబ్ కు కార్పస్ ఫండ్ ను ఏర్పాటు చేయాలని రేవంత్ రెడ్డి తెలియజేశారు.

**PN**

**SRIDHAR BABU:**

తెలంగాణ రాష్ట్రాన్ని "ఇన్నోవేషన్ హబ్" గా మార్చాలన్నదే ప్రభుత్వ సంకల్పమని, వరంగల్, నల్గొండ జిల్లాల్లో టీ-హబ్ తరహాలో ఇంక్యుబేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నట్లుగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. హైదరాబాద్, నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న 'కాకతీయ యూనివర్సిటీ ఫార్మా అలుమ్ని' గోల్డెన్ జూబ్లీ వేడుకలను ఈరోజు మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ... విజ్ఞానాన్ని మానవత్వాన్ని జోడిస్తే ప్రతి ఆవిష్కరణ సమాజహితానికి బాటలు వేస్తుందని అభిప్రాయపడ్డారు. ఇంక్యుబేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం కోసం కాకతీయ, మహాత్మాగాంధీ విశ్వ విద్యాలయాలతో అవగాహన ఒప్పందాలపై సంతకం చేస్తామని తెలిపారు . కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి , కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కె.ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**PTC, HYD**

**POLLS:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని మంత్రి వర్గం వివిధ అంశాలపై చర్చించేందుకు ఈనెల 16వ తేదీన సమావేశం కానుంది. వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లు , స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో 9 ని నిలిపివేస్తూ ఇటీవల హైకోర్టు ఇచ్చిన తీర్పు పై చర్చించే అవకాశం ఉంది. పిటిషన్లపై కౌంటర్ దాఖలు చేసేందుకు హైకోర్టు

రాష్ట్ర ప్రభుత్వానికి నాలుగు వారాల గడువు , పిటిషనర్లు తమ దరఖాస్తులను దాఖలు చేసేందుకు అదనంగా రెండు వారాల సమయం ఇచ్చిన విషయం తెలిసిందే.

**DESK**

**పొంగులేటి**

రైతును రాజును చేయడం , ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా , నేలకొండపల్లి మండలంలో ఈరోజు పర్యటించిన మంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ... రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలులో వెనక్కి తగ్గడం లేదని అన్నారు. రైతు భరోసా సహాయం 12 వేలకు పెంచి , పోయిన నెలలో ఒకేసారి 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమచేశామన్నారు. గత ప్రభుత్వం పేదలకు సొంతిల్లు అందించే పథకం నిర్లక్ష్యం చేసిందని, ప్రజా ప్రభుత్వంలో 22 వేల 500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామన్నారు.

పిటిసి, ఖమ్మం

ప్రధానమంత్రి ఆవాస్ యోజన

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 కార్యక్రమం పై ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అవగాహన కలిగించాలని ఈరోజు బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులకు సూచించారు. పిఎంఎవై- అర్బన్- 2.0 అవగాహన లో భాగంగా రూపొందించిన అంగీకార్- 2025 పోస్టర్ ను కమిషనర్ ఆవిష్కరించారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ పి ఎం ఏ వై- అర్బన్ 2.0 లో భాగంగా గతంలో నమోదు చేసిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పురోగతిని పరిశీలించాలన్నారు.

పిటిసి, వరంగల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:

ప్రపంచ బాలిక దినోత్సవం సందర్భంగా తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో ఈరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక జ్యుడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు ముఖ్య అతిథిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ.. బాలికల పట్ల సమాజంలో ఇంకా కొనసాగుతున్న అసమానతలు, వివక్ష, భద్రతా లోపాలు వంటి సమస్యలను ఎదుర్కొనేందుకు అవగాహన అవసరమని తెలిపారు. బాలికల విద్య , వైద్యసేవలు, పోషణ, రక్షణ వంటి హక్కులను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

పిటిసి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

**బాలికా దినోత్సవం జగిత్యాల జిల్లా**

బేటీ బచావో బేటీ బడావో కింద బాలికల హక్కుల సంరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జగిత్యాల జిల్లా సంక్షేమ శాఖాధికారి డా. నరేష్ అన్నారు. బాలికల విద్య, ఆరోగ్యం, సామాజిక సమానత్వంపై అవగాహన కల్పించడమే అంతర్జాతీయ బాలికా దినోత్సవ ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు.

**బైట్ ... డా. నరేష్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి**

**పిటిసి, జగిత్యాల**

**సీతక్క**

ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలో ఒక కోటి రూపాయల నిధుల తో నిర్మించనున్న వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ... గ్రామాల అభివృద్ధి కి మాస్టర్ ప్లాన్ తయారు చేసుకోవాలని, దాని ద్వారానే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఏటూరు

నాగారం రెవెన్యూ డివిజన్  5 మండలాలకు కేంద్రంగా , రెండు రాష్ట్రాలకు సరిహద్దుగా , ప్రధాన కేంద్రంగా నిలిచిందని తెలిపారు. అలాగే ఏడున్నర కోట్ల రూపాయలతో బస్ డిపో ఏర్పాటుకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు.        రానున్న రోజులలో మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

**బైట్ ... సీతక్క**

పిటిసి, ములుగు

**WEATHER:**

తెలంగాణ వ్యాప్తంగా అక్కడక్కడా సాధారణం నుంచి ఒక మోస్తారు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలియజేసింది.

**PN**

| ALL INDIA RADIO : HYDERABAD | | |
|---|---|---|
| REGIONAL NEWS BULLETIN 11th OCT, 2025 | | |
| SDP:BL | (Released at 16:23) | PAGE NO: 01 |

**PM-AGRI SECTOR** : Prime Minister Narendra Modi today launched, inaugurated and laid the foundation stone of multiple projects and schemes worth over 42 thousand crore rupees in the agriculture and allied sectors at a special Krishi programme in New Delhi. During the event, organized at the Indian Agricultural Research Institute, Prime Minister unveiled two major initiatives in the agriculture sector, 'PM Dhan Dhaanya Krishi Yojana' and 'Mission for Aatmanirbharta in Pulses with an outlay of more than 35 thousand crore rupees. PM Dhan Dhaanya Krishi Yojana has been launched with an outlay of 24 thousand crore rupees with the objective of enhancing agricultural productivity, increasing adoption of crop diversification and sustainable agriculture practices and improving irrigation facilities and facilitating availability of long-term and short-term credit in the selected 100 districts. While the Mission for Aatmanirbharta in Pulses have been launched with an outlay of 11 thousand 440 crore. It is aimed at improving productivity levels of pulses, expanding the area under pulse cultivation, strengthening the value chain - procurement, storage, processing - and ensuring reduction of losses. Prime Minister also inaugurated and dedicated to the

nation projects valued at over 5,450 crore rupees in the agriculture, animal husbandry, fisheries, and food processing sectors, while laying the foundation stone for additional projects worth around 815 crore rupees. Addressing the gathering on the occasion, the Prime Minister said, the schemes 'PM Dhan Dhaanya Krishi Yojana' and 'Mission for Aatmanirbharta in Pulses will transform the fortunes of millions of farmers in the country. He said, in the past eleven years, India's agricultural exports have nearly doubled while the food grains production has increased by around 90 million metric tonnes, while fruit and vegetable output has risen by more than 640 lakh metric tonnes. (Byte- Narendra Modi) 25

**KONDA:** Senior Congress leader Konda Murali has expressed displeasure over State Minister Ponguleti Srinivasa Reddy's alleged interference in Warangal district politics. Questioning Ponguleti's dominance in the district, according to party sources, Murali complained to AICC President Mallikarjun Kharge alleging that Ponguleti was meddling in affairs of Endowments Department, particularly in the Medaram temple tender process. He alleged that Ponguleti's own company was awarded certain works through undue influence. He stated that the party high command has responded positively to his complaint. DESK 8



**SRIDHAR BABU:** IT Minister Duddilla Sridhar Babu today announced that State Government is planning to establish incubation centres in Warangal and Nalgonda districts modelled on Hyderabad's T-Hub, to nurture innovation and entrepreneurship across the districts. The Minister said the initiative is part of the Government's broader vision to transform Telangana into an "Innovation Hub" and a "Pharmacy of Purpose", where science and humanism merge to create meaningful, socially beneficial innovation. Speaking after inaugurating Golden Jubilee Celebrations of the Kakatiya University Pharma Alumni Association at Nampally Exhibition Grounds in Hyderabad, Sridhar Babu said Government would soon sign Memorandums of Understanding (MoUs) with Kakatiya University and Mahatma Gandhi University to set up these incubation centres. The event was attended by Minister Komatireddy Venkata Reddy, Prof. Pratap Reddy Vice-Chancellor, Kakatiya University, and other distinguished alumni.PTC/HYD

**BC QUOTA :** The Congress government in Telangana is likely to approach the Supreme Court against High Court issuing an interim stay against a Government Order (GO) providing 42 per cent reservation to Backward Classes in local bodies. In the wake of the High Court issuing the interim stay against GO, Chief Minister Revanth Reddy yesterday discussed the next course of action with his cabinet colleagues, AICC incharge of party affairs in Telangana Meenakshi Natarajan and

also Congress leader and senior advocate Abhishek Manu Singhvi. Congress Party sources today said the government would soon knock the doors of the Supreme Court for implementation of GO. The High Court on October 9 issued an interim stay on providing 42 per cent BC reservation in local bodies. DESK 10

**TEST CRICKET**: In cricket, West Indies has scored___ runs for __ wicket in its first inning on the second day of the first test match played in New Delhi. Earlier, India declared its innings on 518 for 5 with Yashasvi Jaiswal and Indian skipper Shubhman Gill scoring brilliant centuries. Jaiswal played a superb knock of 175 runs before being run out, while Gill remain unbeaten on 129 runs. Sai Sudarshan added valuable 87, Nitish Reddy scored 43 while wicketkeeper Dhruv Jurel contributed 44 runs, helping India to reach a commanding position. NSD 7



**T SQUARE WORKS:** Chief Minister Revanth Reddy instructed officials to commence works related to T Square by next month. He said this at a review meeting today with IT and Industries Minister Sridhar Babu, Special Chief Secretaries Jayesh Ranjan and Sanjay Kumar and other senior officials. He said T square building should be an iconic edifice and necessary precautions must be taken while constructing it. He wanted officials to ensure that international brands like Apple set up stores at the iconic building apart from setting up a utility zone and sufficient parking space. Chief Minister asked officials to ensure that operations at the 'T' Square building continue round-the-clock. At the same time, a corpus fund must be established for AI hub.PN 10

**WEATHER:** Light to Moderate Rain or Thunder showers Very likely to occur at ISOLATED places over Telangana. Thunderstorm accompanied with Lightning and Gusty winds Very likely to occur at isolated places in Jayashankar Bhupalpally, Mulugu, Bhadradri Kothagudem, Khammam, Nagarkurnool, Jogulamba Gadwal districts of Telangana.PN 5

**POLLS:** The Telangana Cabinet, headed by Chief Minister Revanth Reddy, will convene on October 16 to discuss key issues, including Backward Class (BC) reservations and the recent High Court judgment suspending GO No. 9, which provides 42 per cent reservation to BCs in local body elections. It is understood the court has granted State government four weeks' time to file counter-affidavits on the petitions and allowed two additional weeks for petitioners to file their replies.DESK 7

**BRS:** BRS former minister Harish Rao questioned the Chief Minister Revanth Reddy on his silence to the Union government's review of permission for Banakacharla Project on Andhra Pradesh. Speaking to newsmen in Hyderabad

today Harish Rao questioned Revanth Reddy's silence over Union Jal Shakti Minister's letter stating that Andhra Pradesh feasibility report on Polavaram-Banakacherla link project was under examination. Harish Rao highlighted recent claims from Maharashtra and Karnataka over flood waters, saying that Telangana's water share was at grave risk. He questioned the BJP's stance, pointing out that despite eight BJP MPs from Telangana, the party had remained silent as the project was being pushed forward under dubious pretexts. MIDDAY 10



**SEETHAKKA:** State Women and Child Welfare Minister Seethakka, along with District Collector Divakar T.S today inaugurated works for the proposed Vegetable and Non-Vegetable Market in the Eturunagaram Mandal in Mulugu district. The market is being built with an amount of one crore rupees. Being on the occasion, Minister Seethakka stated only through a Master Plan development of villages can be achieved. She said that Eturunagaram has become a revenue division, a hub for five Mandals, and a key center bordering two States. The Minister also announced that the foundation stone has been laid for the establishment of a Bus Depot with an outlay of seven and a half crore rupees. She added that in the coming days, the Mandal headquarters would be declared as a Municipality.PTC 10 **(BYTE)**

**HEADLINES:**

1. Prime Minister says 'Dhan Dhaanya Krishi Yojana' and 'Mission for Aatmanirbharta in Pulses will transform the fortunes of millions of farmers in the country.
2. Chief Minister Revanth Reddy instructs officials to commence works related to T Square by next month.
3. IT Minister Duddilla Sridhar Babu announces establishment of incubation centres in Warangal and Nalgonda districts modelled on Hyderabad's T-Hub.
4. BRS former minister Harish Rao questions Chief Minister's silence on Union government's letter on feasibility report of Banakacharla link Project in Andhra Pradesh is under examination.

**ORDER:**

PM-AGRI SECTOR – T-SQUARE – SRIDHAR BABU –//**BREAK//** POLLS – BC-QUOTA – SEETAKKA – HARISH – WEATHER – TEST CRICKET – OTHER ITEMS IF ANY….